# నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దాలి.

## వర్ధన్నపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అనిల్.



పర్వతగిరి, (వర్ధన్నపేట), జూన్ 03 ( వృదయం ప్రతినిధి): వర్ధన్నపేట కాంప్లెక్స్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఉల్ ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో రిసోర్స్ పర్సన్స్ తో కోఆర్డినేషన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యులా బ్యాట్రిస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఉల్ కార్యక్రమం ద్వారా దేశంలో అక్షరాస్యతను పెంచేందుకు కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా 15 సంవత్సరాల లోపు వారికి ఉపాధ్యాయులు ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను అందించాలని కోరారు. 15 సంవత్సరాల పైబడిన స్త్రీ పురుషులను గ్రామాలలోని మహిళా సంఘాల గ్రూపుల ద్వారా గుర్తించి చదువు రాని వారికి చదువు నేర్పించాలని పదిమందికి ఒక వాల్టర్ ను ఏర్పాటు అక్షరాలు నేర్పించాలని అన్నారు. మొదటగా మహిళా సంఘాల ద్వారా నిరక్షరాస్లను గుర్తించాలని సూచించారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు మహిళా సంఘాలను సమన్వయం చేసుకొని చదువు రాని వారిని గుర్తించి వారికి వివిధ పద్ధతులలో వారికి చదువు నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ మీడియం పాఠశాలప్రధానోపాధ్యాయులు సుల్తానా, ఎస్ హెచ్ జి గ్రూప్స్ ఆర్ పి లు సదా, ప్రేమలత రెడ్డి, విజయలక్ష్మి, సరిత, జహీదా, వసుంధర్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన కుసుమ జగదీశ్ తల్లిదండ్రులు

**-మంత్రి కి శాలువాతో సత్కారం**
**-మల్లంపల్లికి జేడీ పేరు పెట్టడం పట్ల కృతజ్ఞతలు**



ములుగు, జూన్ 03(వృదయం ప్రతినిధి) : ములుగు జిల్లా కేంద్రం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ధనసరి సీతక్కను ములుగు జిల్లా తొలి జెడ్పీ చైర్మన్ స్వర్గీయ కుసుమ జగదీశ్ తల్లిదండ్రులు కుసుమ ఆదినారాయణ, సులోచన కలుసుకున్నారు. మల్లంపల్లి మండలాన్ని జేడీ మల్లంపల్లిగా మార్చుతూ జీవో జారీ చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. పీడిత ప్రజల పక్షాన విప్లవ ఉద్యమంలో పనిచేయడమే కాకుండా తెలంగాణ సాధన కోసం పాటుపడ్డ విషయాన్ని గుర్తుచేసుకున్నారు. పార్లమెంటరీ ఉద్యమ పార్టీలో పనిచేస్తూ ములుగు జిల్లా తొలి జెడ్పీ చైర్మన్ గా సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. పదవిలో ఉండగానే అకాల మరణం చెందడంతో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అయ్యారు. స్వర్గీయ కుసుమ జగదీశ్ పేరు చిరకాలం గుర్తుండేలా మల్లంపల్లి మండలానికి పేరు పెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. దీనికోసం చొరవ చూపిన మంత్రి సీతక్కకు కృత్షతలు తెలిపారు. ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్వర్గీయ జగదీశ్ తల్లిదండ్రులను మంత్రి సీతక్క ఓదార్చారు. జేడీ కుటుంబం, పిల్లల గురించి అడిగి తెలుసుకున్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కినఆర్ఎస్ ప్రవీణ్

**-పిసిసి అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి**




హైదరాబాద్ జూన్ 03(వృదయం ప్రతినిధి) బీఅంబేద్కర్ పేరుచెప్పి...ఆయన రాసిన రాజ్యాంగాన్ని రాజ్యాంగాన్ని తుంగలో తొకిన మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వం పై నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పిసిసి అధికార ప్రతినిధి సామా రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతూ దళిత పిల్లల పేర్ల మీద వారికి అందాల్సిన సంక్షేమ పథకాలు పక్కదారి మళ్ళించారని ఆరోపించారు.కోడింగ్ విధానం పై ఏడాదికి 4 కోట్లు ఖర్చు చేశారు240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే 4 కోట్లు అవుతాయా..?మూడు సంస్థల పేరుతో కోడింగ్ నేర్పిస్తా అని...రెండు సంస్థల అనుమతి తీసుకున్నారు ఈ – టెండర్ ప్రక్రియ కూడా చేయలేదుఅంబేద్కర్ పేరు చెప్పి...దళిత విద్యార్థుల పేరు తో లూటీ చేశారన్నారు. ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదు ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపించాలి ఐఐటీ.. జేఈఈ ఆన్లైన్ కోర్స్ కి 20 కోట్లు ఖర్చు పెట్టారు.. టెండర్ లేదు.. ఆర్థిక శాఖ అనుమతి లేదు.ఇప్పుడు కూడా లక్ష 20 వేల మందికి కోడింగ్ కి శిక్షణ ఇస్తున్నాంఉచితంగా నేర్పిస్తుంది ప్రభుత్వం కాగ్ ప్రభుత్వం నివేదిక కోరింది సమ్మర్ క్యాంప్ ల పేరు మీద కూడా నిధులు పక్కదారి పట్టించారు11 ఏండ్లలో ఎస్సి గురుకుల లో 100 శాతం ఆక్యుపెన్సీ లేదు..కానీ ఇప్పుడు సీట్లు అన్నీ భర్తీ అయ్యాయన్నారు..యూనిఫాం..దుప్పట్లు కూడా ఆర్ఎస్ ప్రవీణ్ వదిలి పెట్టలేదని దుయ్యబట్టారు.

# ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో రిజర్వేషన్ నిబంధనలు పాటించని నిర్వాహకులు

**కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎస్టి/ఎస్టి మోర్చా డిమాండ్**





హైదరాబాద్ జూన్ 3 (వృదయం ప్రతినిది)బీతెలంగాణలోని ప్రముఖ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు %హజ/రు% విద్యార్థులకు ప్రస్తుత ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ క్యాటగిరీ (మేనేజ్‌మెంట్ కోటా) మరియు క్యాటగిరీ సీట్లను కోట్లకు విక్రయిస్తున్న దారుణమైన పరిస్థితిపై బీజేపీ గిరిజన మోర్చా మరియు దళిత మోర్చా నేడు తీవ్ర స్థాయిలో ధర్నా చేపట్టారు. విద్యను వ్యాపారంగా మార్చిన ఈ ప్రైవేట్ కళాశాలలపై తక్షణమే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా. కళ్యాణ్ నాయక్ మరియు దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో మంగళవారం మాసబ్‌ట్యాంక్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి. బాలకిష్టారెడ్డిని కలిసారు. రాష్ట్రంలోని పలు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు విద్యార్థులకు రిజర్వేషన్లు అమలు చేయకుండా సీట్లను డబ్బుకు అమ్ముకుంటున్న తీరును వినతి పత్రం లో వెల్లడించారు. రూ.10 నుండి 15 లక్షల వరకు డబ్బులు వసూలు చేస్తూ, కనీస నిబంధనలను పాటించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కళ్యాణ్ నాయక్ డిమాండ్ చేసారు...%జదీ×ు% కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,2. అనురాగ్ యూనివర్సిటీ,3. మల్లారెడ్డి యూనివర్సిటీ,4. మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల,5. %జఎ=% ఇంజనీరింగ్ కళాశాల,6. గురునానక్ ఇంజినీరింగ్ కళాశాల,7. %వీయా=% ఇంజినీరింగ్ కళాశాల,8. ఏస్ ఇంజనీరింగ్ కళాశాల,9. శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాల,10. వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల,11. శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల,12. గోకరాజు గంగరాజు ఇంజినీరింగ్ కళాశాల,13. గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల,14. విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల,15. బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ,16. విజ్ఞానజ్యోతి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,17. నారాయణమ్మ ఇంజినీరింగ్ కళాశాలలోసీరియస్ రిజర్వేషన్ ఉల్లంఘనలు జరుగుతున్నట్లు పక్కా సమాచారం ఉందని పేర్కొన్నారు. విద్యను వ్యాపారంగా మలచి, పేద, తక్కువ వనరులున్న %హజ/రు% విద్యార్థులను అణగదొక్కే ఈ వ్యవస్థను తక్షణమే ఆపకపోతే, రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బీజేపీ మోర్చాలు శ్రీకారం చుడతాయని నేతలు హెచ్చరించారు.

# బ్యాటరీ షార్ట్ సర్క్యూట్తో కోత మిషన్ దగ్ధం. సుమారుగా 15 నుంచి 20 లక్షలు ఆస్తి నష్టం.



ఖానాపురం జూన్ 3 (వృదయం ప్రతినిధి) మండల కేంద్రంలోని ఊరు చివర కాండ్లబాట వద్ద పంట పొలాలను కోసి పక్కకు పెట్టిన వారి కోత మిషన్ బ్యాటరీ షార్ట్ సర్క్యూట్తో దగ్ధమై 15 నుంచి 20 లక్షల ఆస్తి నష్టం వాటినట్లు సూర్యాపేట జిల్లా మోతే మండలం నామవారం గ్రామానికి చెందిన మిషన్ యజమాని పందిరి ఉపేందర్ రెడ్డి తెలిపారు. బ్యాటరీ షార్ట్ సర్క్యూట్తో దద్దమవుతున్న కోత మిషన్ ని పలువురు గ్రామస్తులు చూసి తక్షణమే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా వెంటనే ఫైర్ ఇంజన్ వచ్చేలోపే మిషన్ పూర్తిగా దద్దమైనట్లు పలువురు తెలిపారు. కోత మిషన్ యజమానికి 15 నుంచి 20 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ.

-పేదవారి సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం...
**-పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం కృషి చేస్తుంది...**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల జూన్ 03 (వృదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిర మైండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అన్నారు అందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే సుమారు ఒక గ్రామానికి జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ జిల్లాలో కరోనా కలకలం..

**ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆరుగురుకి కరోనా పాజిటివ్**

వరంగల్ జూన్ 3 : వరంగల్ జిల్లాలో కరోనా కలకలం సృష్టిస్తోంది. వరంగల్‌లో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆరుగురుకి కరోనా పాజిటివ్ వచ్చినట్లు తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జ్వరం, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగడంతో కరోనా నిర్ధారణ పరీక్ష చేయగా పాజిటివ్ వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో వరంగల్ ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని నెటిజన్లు కోరుతున్నారు. వరంగల్‌ను కంటైన్‌మెంట్ జోన్ ప్రకటిస్తే బాగుంటుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

# అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించిన ప్రభుత్వ విప్

పాలకుర్తి, జూన్03వృదయం ప్రతినిధి): జనగామ కలెక్టరేట్ లో సోమవారం జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి అమరులకు నివాళులర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం సేకరించారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్, డీసీపీ మహేంద్ర నాయక్, ఏసిపి చేతన్ నితిన్ పాల్గొన్నారు.

# అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్

మెదక్, జూన్03వృదయం ప్రతినిధి):సిద్దిపేట పట్టణంలో నిన్న రాత్రి జరిగిన మతోన్మాదుల దాడిలో గాయపడిన గోరక్షకుడు, విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి గ్యాదరి రాజారాం ని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ను ఆసుపత్రిలో పరామర్శించారు. ఆయన రాజారాం కి ధైర్యం చెబుతూ, పరిస్థితిని సమీక్షించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. బాధితుడికి న్యాయం జరిగే వరకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఘటనపై సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.

# ఫైర్ సేఫ్టీ లేని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు భద్రమేనా.

**-విద్యార్థుల భద్రతపై యాజమాన్యాల నిర్లక్ష్యం**
**-పట్టించుకోని సంబంధిత అధికారులు**




కోదాడ,జూన్03(వృదయం) మరో పది రోజుల్లో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. విద్యార్థులు బడిలో అడుగుపెట్టడానికి సన్నద్ధమవుతున్నారు.తల్లిదండ్రులు తమ చిన్నారులను పాఠశాలల్లో ఇప్పటికే చేర్పించి పుస్తకాలు కొనే పనిలో నిమగ్నమయ్యారు.అంతా బాగుంది కానీ పాఠశాలకు సంబంధించిన భవనముల విషయంలో తల్లిదండ్రులు ఆలోచించారా..? అవి ఎంతవరకు భద్రమో ఎప్పుడైనా గమనించారా..? రూ.వేలు, రూ. లక్షల్లో ఫీజులు కట్టడమే కాదు.భద్రత విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాల్సిందే.యాజమాన్యాలే వీటిపై భరోసా కల్పించాలి. కానీ కోదాడ నియోజకవర్గంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు సెట్ బ్యాక్ లేని నాలుగు ఐదు అంతస్తుల భవనాలలో విద్యా బోధన చేస్తూ అగ్ని ప్రమాద నివారణ చర్యలు తీసుకోకుండా విద్యార్థుల భద్రత ను పణంగా పెట్టి నడిపిస్తున్నారు.సుప్రీం కోర్ట్ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం 500 స్క్వేర్ మీటర్ వైశాల్యం దాటిన ప్రతీ స్కూల్ కి ఫైర్ సేఫ్టీ అనుమతులు ఉండాలి. లేకపోతే ఆయా స్కూళ్లు నడపడానికి అనుమతి ఉండదు. అయినా ఇటు యాజమాన్యం అటు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్ సైతం ఫైర్ సేఫ్టీ అనుమతులు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జి ఓ జారీ చేసింది. ఫైర్ అనుమతులు పొందాలంటే ప్రైవేట్ స్కూళ్లు ఫైర్ సేఫ్టీ అనుమతి పొందడం చాలా ముఖ్యం.ఇది విద్యార్థుల మరియు సిబ్బంది యొక్క భద్రతను నిర్ధారిస్తుంది.స్కూల్ భవనంలో ఫైర్ అలారం సిస్టమ్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌లు, ఇతర ఫైర్ సేఫ్టీ పరికరాలు ఉండాలి. అలాగే, ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించేందుకు శిక్షణ పొందిన సిబ్బంది ఉండాలి.ఫైర్ సేఫ్టీ అనుమతి పొందేందుకు, తెలంగాణ ప్రభుత్వ వెబ్ సైట్ టి ఎస్ ఫైర్.గౌట్ .ఇన్ లో ఆన్లైన్ దరఖాస్తు చేయాలి.దరఖాస్తులో, స్కూల్ భవనం యొక్క ప్లాన్,ఫైర్ సేఫ్టీ పరికరాల వివరాలు,ఓనర్ ఆధార్ కార్డు, సిబ్బంది శిక్షణ వివరాలు ఉండాలి.దరఖాస్తును పరిశీలించిన వారం లోపే ఫైర్ అధికారులు ఆ స్కూల్‌ను తనిఖీ చేస్తారు. తనిఖీలో, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించబడిందో లేదో చూస్తారు.ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించినట్లయితే, స్కూల్‌కు ఎన్ ఓ సి జారీ చేస్తారు.ఒక్కసారి ఫైర్ అనుమతి తీసుకుంటే ఐదు సంత్సరాల వరకు వ్యాలిడిటీ ఉంటుంది.ఫైర్ సేఫ్టీ అనుమతి లేకపోతే పాఠశాలలు పనిచేయడానికి అనుమతి ఉండదు.విద్యార్థులు సిబ్బంది యొక్క భద్రతకు ముప్పు తప్పదు. ఇప్పటికైనా ఫైర్ డిపార్ట్మెంట్,విద్యా సంబంధిత అధికారులు ఫైర్ అనుమతి లేని పాఠశాలలకు నోటీసులు జారీ చేసి అనుమతులు రద్దు చేయాలని తల్లి తండ్రులు కోరుచున్నారు.కృష్ణారెడ్డి,సూర్యాపేట జిల్లా ఫైర్ అధికారి వివరణ పాఠశాల భవనాలు 500 స్క్వేర్ మీటర్ వైశాల్యం,6 మీటర్స్ ఎత్తు ఉన్న వాటికీ సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం ఫైర్ ఎన్ఓసి తీసుకోవాలి.లేనిచో తనిఖీలు నిర్వహించి నోటీసులు జారిచేస్తాం.

# పేద కుటుంబాలు అప్పుల పాలు కావడానికి ఒక ప్రధానమైన కారణం వైద్యం

**-మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**



హైదరాబాద్ జూన్ 03(వృదయం ప్రతినిధి) బీపేద కుటుంబాలు అప్పుల పాలు కావడానికి ఒక ప్రధానమైన కారణం వైద్యం అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కుషాయిగూడ, అల్వాల్ పి.హెచ్.సి లకు క్యాన్సర్ పరీక్షాపరికరాలు మహతి ఫౌండేషన్ సహకారంతో అందించిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కార్యక్రమనికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ కొంతమంది తాగి ఆరోగ్య ని చెడగొట్టుకోవచ్చు కానీ నాకు ఆరోగ్య శాఖతో చాలా అనుబంధం ఉంది. దీంట్లో ఎన్ని బాధలు ఉంటాయో నేను కళ్ళారా చూశాను.ఈ శాఖ ఎంత బలపడితే, ఎంత గొప్పగా పని చేస్తే ప్రజలకి పేదరికం నుండి బయటపడే ఆస్కారం ఉంటుందన్నారు.. వైద్యానికి అయ్యే వచ్చే ఖర్చు అనుకోకుండా వచ్చే ఖర్చు. తల్లి ప్రేమకు ధనిక, పేద తేడా ఉండదు. ఎంత టెక్నాలజీ పెరిగిన క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.నవరత్నాలలో మీ కంపెనీ ఉన్నందుకు గర్వపడుతున్నాను. ప్రజలకోసం ముందుకు వచ్చి డబ్బులు ఇస్తున్నందుకు సంతోషం.గరీబోళ్ల అడ్డా అంటే మల్కాజ్గిరి. ఎవరు పొట్ట చేత పట్టుకొని వచ్చిన మొదట ఉండేది మల్కాజ్గిరి లోనే. అందుకే దీన్ని మినీ ఇండియా అంటారు. హైదరాబాద్ అనగానే హైటెక్ సిటీ చూసి మనం మురిసిపోకూడదు,దాని పక్కనే దుఃఖాలతో నిండిన బస్తీలు ఉంటాయి. వాళ్లకి మనం అండగా ఉండాలి.కొంతమంది తాగి ఆరోగ్య ని చెడగొట్టుకోవచ్చు కానీ పేద కుటుంబాలు అప్పుల పాలు కావడానికి ఒక ప్రధానమైన కారణం వైద్యం. ఈ జిల్లా మొత్తంలో ఏ హాస్పిటల్లో ఏ సౌకర్యాలు కావాలో నాకు ఇవ్వండి తప్పకుండా మీకు ఇప్పించే ప్రయత్నం చేస్తాను. కొత్తగా మంత్రి అయిన నాడు %వీచీజీ% క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో , %చీ×మీ% లో పెట్ స్కాన్ లేదు. నేను 25 కోట్లతో రెండు పెట్ స్కాన్లు తీసుకొచ్చి పెట్టాను. మీలాంటి ఒక సంస్థను రిక్వెస్ట్ చేసి 17 కోట్లతో కేంద్ర సెంటర్ ను ఏర్పాటు చేశాము. వైద్యం నారాయణనో హరి. డాక్టర్ల జీతాలు ఏంటి, మీ సమస్యలు ఏంటి, మీ కష్టాలు ఏంటో నాకు తెలుసు. డాక్టర్లకు జీతాలు అతితక్కువ ఉంటున్నాయి. డాక్టర్స్ కి కడుపునిండా జీతం ఇచ్చి పని చేయించుకోండి. ఎన్నో వేల కోట్లు దేనికో ఖర్చు పెడుతున్నాము కానీ ఈ శాఖకు ఖర్చు పెడితే ఫ్రూటిఫుల్ ఎక్స్పెండిచర్ అని చెప్పాను.ఆశావర్కర్లకి జీతాలు సరిగాలేవు. మీకు కూడా మంచి రోజులు వస్తాయి.నాకు వేరే వ్యాపకం లేదు. సమస్యలు నా దృష్టికి తీసుకొని రండి వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తానని, ఎంత పని చేసినా మీ ఋణం తీర్చుకోలేనిది అని ఈటల రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి,%×రాజూ జ+వీ ా=ఎ% బద్రీనాథ్, %ణవీసూ% మేడ్చల్ – మల్కాజ్గిరి %ణతీ. జ%. ఉమా గౌరీ, నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ మెంబెర్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ రమేష్ శేఖర్ రెడ్డి, జిల్లా బీజేపీ జనరల్ సెక్రెటరీ మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అంటే కేసీఆర్ కు అంత చులకనా?

**-కేటీఆర్,కేసీఆర్ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి**
**-ఫిషర్మెన్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ డిమాండ్**




హైదరాబాద్ జూన్ 3 ( )బీతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం అంటే కేసీఆర్ కు అంత చులకనా? మాజీ ముఖ్యమంత్రి గా,పార్టీ అధ్యక్షుడు గా కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు ఎందుకు జరపలేదని ఫిషర్మెన్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ ప్రశ్నించారు.మంగళవారం గన్ధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కేటీఆర్,కేసీఆర్ లు తెల్లన్గన ప్రజలను అవమానించారని బేషరతుగాకేటీఆర్,కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాన్ చేసారు.తెలంగాణ కోసం తల తాకట్టు పెట్టి, చావు నోట్లో తల పెట్టిన అన్న కేసీఆర్ ఎక్కడతెలంగాణ రాష్ట్ర ఉత్సవాలను బిఆర్ఎస్ నాయకులు అవమానించారుతెలంగాణ కోసం పుట్టిన పార్టీ ఉత్సవాలకు ఎందుకు రాలేదుతెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉంటె ఓర్వలేక కొంత మంది నాయకులు విదేశాలలో తిరుగుతున్నారుకేటీఆర్ టెక్సాస్ లో గింటన్ అనే ఊరు మరో గుంటూరు అంటుండు గుంటూరు పేరు కేటీఆర్ నోట్లో ఎందుకు వచ్చిందిటెక్సాస్ లో తెలంగాణ పరువును కేటిఆర్ బజారున పెట్టిండుతెలంగాణ లో ఏ ప్రాంతం కేటీఆర్ కు కనిపించలేదా?టెక్సాస్ లో తల దాచుకోవడానికి కేటీఆర్ విల్లా కొన్నాడుతప్పు చేస్తే ఇక్కడ దాచుకున్న వదిలి పెట్టే ప్రసక్తి లేదుఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారం సెటిల్ చేయడానికి కేటిఆర్ విదేశాలకు పోయిండువిదేశాలలో ఎన్ని చిల్లర వేశాలు వేసినా కూడా ప్రజల ఆశీర్వాదం సీఎం రేవంత్ రెడ్డికి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి కోతల ప్రభాకర్ రెడ్డికి లేదుకొత్త ప్రభాకర్ రెడ్డి సలహాలు,ఆలోచనలు కేటిఆర్ కు బిఆర్ఎస్ నాయకులకు ఇవ్వాలి2023 లో బిఆర్ఎస్ కు ప్రతిపక్ష హోదా వచ్చింది2028 ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా రాకుండా ప్రజలు చూసుకుంటారన్నారు.